మరో ప్రజా సంకల్పం

బుధవారం, 14 అక్టోబరు 2026 | Evening News Bulletin | పేజీలు : 5

ప్రతి రోజూ సాయంత్రం మరో ప్రజాసంకల్పం ఈ-పేపర్‌లో వచ్చే సమాచారం కోసం ఈ QR కోడ్‌ను స్కాన్ చేసి వాట్సాప్ ఛానల్‌లో జాయిన్ అవ్వండి.

"ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే పోలీసులను రంగంలోకి దించి, వైయస్సార్‌సీపీ శ్రేణులను బైండోవర్ల పేరుతో వేధించడం చంద్రబాబు సర్కారు నియంతృత్వ పోకడలకు నిదర్శనం."

"కులధ్రువీకరణ పత్రాలు, నోడ్యూస్ కోసం వెళ్తున్న ఆశావహులకు పోలీసుల నుంచి ఫోన్లు.. పోటీ నుంచి తప్పుకోవాలని బెదిరింపులు."

"సోషల్ మీడియాలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే వందల సంఖ్యలో బైండోవర్ కేసులు.. ప్రశ్నించే గొంతులను నొక్కేయడమే లక్ష్యంగా రెడ్‌బుక్ అరాచకం."



ఎన్నికలంటే భయం..

బైండోవరే ఆయుధం!

స్థానిక ఎన్నికల్లో చంద్రబాబు అరాచక వ్యూహాలు

వైఎస్సార్ సీపీ నేతలే లక్ష్యంగా అక్రమ కేసులు, బైండోవర్లు

- నామినేషన్ వేయకుండా చేసే కుట్రలు
- నోడ్యూస్ జారీలో జాప్యం.. పోలీసుల జులుం..
- వైఎస్సార్ సీపీ నేతలపై తప్పుడు ఫిర్యాదులు
- చట్ట పరిధికి లోబడి పని చేసే అధికారులను తప్పించే ఎత్తుగడ
- ఎన్నికల వాయిదా, బూత్ క్యాప్చరింగ్ కు కుయుక్తులు
- స్థానిక ఎన్నికల వేళ పోలీసుల తీరుపై వైఎస్సార్‌సీపీ తీవ్ర ఆగ్రహం
- నామినేషన్లకు ముందే ఆశావహులకు స్టేషన్ల నుంచి పిలుపులు
- గురజాల నియోజకవర్గంలో 600 మందికిపైగా బైండోవర్లు
- గుంటూరు నుంచి చిత్తూరు వరకు పలు ప్రాంతాల్లో వేధింపులు
- పాత కేసులు, కొత్త ఫిర్యాదులతో అభ్యర్థులను అడ్డుకునే ప్రయత్నం
- ఎన్నికల నిర్వహణ, అధికారుల నియామకాలపైనా పెత్తనం

"స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి భయం వెంటాడుతుండటంతో చంద్రబాబు సర్కారు ప్రజాస్వామ్య వ్యవస్థలను అపహాస్యం చేస్తూ మరోసారి పోలీసు బలప్రయోగానికి తెరలేపింది. ప్రజల్లో నానాటికీ పెరుగుతున్న వ్యతిరేకతను ఎదుర్కొనే ధైర్యం లేక, 'రెడ్‌బుక్' రాజ్యాంగమే పరమావధిగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతోంది. నామినేషన్ల ఘట్టం ప్రారంభం కాకముందే వైయస్సార్‌సీపీ ఆశావహులు, నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలే లక్ష్యంగా అక్రమ కేసులు, బైండోవర్ల వేధింపులతో రాష్ట్రంలో అప్రకటిత అత్యయిక పరిస్థితిని తలపిస్తోంది. పోలీసులను అడ్డుపెట్టుకుని చంద్రబాబు అమలు చేస్తున్న అరాచక వ్యూహాలపై వైయస్సార్ సీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

చంద్రబాబు అమలు చేస్తున్న కుతంత్రాలు

స్థానిక ఎన్నికల్లో వైయస్సార్‌సీపీ ఆశావహులను, నాయకులను పోటీకి దూరం చేయడమే లక్ష్యంగా చంద్రబాబు ప్రభుత్వం నాలుగు ప్రధాన వ్యూహాలతో ముందుకు వెళ్తోంది.

అక్రమ కేసులు - బైండోవర్ అస్త్రం

గడచిన రెండున్నరేళ్లలో వైయస్సార్‌సీపీ శ్రేణులపై పెట్టిన అక్రమ కేసులను ఇప్పుడు తెరపైకి తెస్తున్నారు. ఇందులో కొందరిని నిందితులుగా చూపి, మిగతా వారిని ఇతరులుగా పేర్కొన్న కేసుల్లో ప్రస్తుతం చురుగ్గా ఉన్న నాయకుల పేర్లు జతచేసి బైండోవర్ చేస్తున్నారు. నామినేషన్ల సమయానికి వీరు అందుబాటులో లేకుండా చేయడమే ఈ కుట్ర ప్రధాన ఉద్దేశం.

నామినేషన్ల అడ్డగింత

ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న ప్రధాన అభ్యర్థులపై అక్రమ కేసులు బనాయించి, నామినేషన్ దాఖలు చేసే కీలకమైన రెండు మూడు రోజులు వారిని అజ్ఞాతంలోకి వెళ్లేలా చేయడం లేదా అరెస్టుల పేరుతో వేధించడం.

ఎన్నికల వాయిదా, బూత్ క్యాప్చరింగ్ కుట్ర

టీడీపీకి ప్రతికూలంగా ఉన్న ప్రాంతాల్లో శాంతిభద్రతల సమస్యను సాకుగా చూపి, పోలీసుల చేత ఎన్నికల కమిషన్‌కు లేఖలు రాయించి ఆ ప్రాంతాల్లో ఎన్నికలను మలిదఫాకు వాయిదా వేయిస్తున్నారు. ఆ తర్వాత భారీగా పోలీసులను మోహరించి, బూత్‌లను కైవసం చేసుకుని ఏకపక్షంగా గెలవాలన్నది ఈ వ్యూహం.

నిజాయితీ అధికారుల తొలగింపు

చట్టబద్ధంగా, నిబంధనల ప్రకారం పనిచేసే అధికారులను ఏరిపారేసి, వారిపై తప్పుడు ఫిర్యాదులు చేయించి ఎన్నికల విధులకు దూరం చేస్తున్నారు. తమకు అనుకూలమైన అధికారులను ఆ స్థానాల్లో కూర్చోబెట్టుకుంటున్నారు.

- మిగతా 2లో

ఎన్నికలే లక్ష్యంగా కేసులు

- వార్డుకు 15 మంది వైఎస్సార్ సీపీ నేతల బైండోవర్
- టీడీపీ నేతల వైపు చూడని పోలీసులు

దర్శి: స్థానిక సంస్థల ఎన్నికే లక్ష్యంగా పోలీసులు బైండోవర్ కేసులు పెడుతున్నారు. సాధారణంగా రౌడీషీటర్లు, గతంలో గొడవలు చేసిన వారు, వివాదాస్పద వ్యక్తులపై శాంతియుతంగా ఎన్నికలు జరగాలనే ఉద్దేశంతో బైండోవర్ కేసులు పెడ



పోలీసుస్టేషన్‌కు వచ్చిన వైఎస్సార్ సీపీ నేతలు

టార్గెట్ రెడ్డి

ఈ నియోజకవర్గంలో రెడ్డి సామాజికవర్గానికి చెందిన నేతలే లక్ష్యంగా పోలీసులు రెచ్చిపోతున్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఈ నియోజకవర్గంలో రెడ్డి సామాజికవర్గానికి చెందిన నేతలపై కేసులు నమోదవుతున్నాయి. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లోనూ ఇదే తంతు కొనసాగింది. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఈ నియోజకవర్గంలో రెడ్డి సామాజికవర్గానికి చెందిన నేతలపై కేసులు నమోదవుతున్నాయి. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లోనూ ఇదే తంతు కొనసాగింది.

రౌడీలపై నిత్యం పోలీసు నిఘా

- ఓ దొరబాబు, టీడీపీ

వైఎస్సార్‌సీపీ నాయకులే లక్ష్యంగా తనిఖీలు



క్షేత్రస్థాయిలో పోలీసుల జులుం..

సర్టిఫికెట్ల కోసం వెళ్తే పోలీసుల కాల్స్: మున్సిపాలిటీలు, రెవెన్యూ కార్యాలయాల్లో కుల ధ్రువీకరణ పత్రాలు, ఎన్ఓసీల (NOC) కోసం దరఖాస్తు చేసుకుంటున్న వైయస్సార్‌సీపీ ఆశావహులను టార్గెట్ చేస్తున్నారు. వీరు దరఖాస్తు చేయగానే అధికారులు వెంటనే పోలీసులకు సమాచారం ఇస్తున్నారు. గుంటూరు జిల్లాలో సీఐలే స్వయంగా ఫోన్లు చేసి, ఎన్నికల్లో గొడవలు జరిగితే మీదే బాధ్యత అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు.

సోషల్ మీడియా కార్యకర్తలపై అణచివేత

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న సోషల్ మీడియా యాక్టివిస్టులపై పోలీసుల వేధింపులు మితిమీరాయి. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చేపట్టిన 'సెల్ఫీ చాలెంజ్' వీడియోలను షేర్ చేశారనే సాకుతో ఏకంగా 600 మందికిపైగా కార్యకర్తలను బైండోవర్ చేశారు. కృష్ణా జిల్లా తిరువూరులోనూ సోషల్ మీడియా కార్యకర్తలపై ఇదే తరహా కక్షసాధింపు చర్యలు కొనసాగుతున్నాయి.

గ్రామాల్లోనూ బైండోవర్ల పర్వం:

గుంటూరు, పల్నాడు, చిత్తూరు (రూరల్ మండలం), అనంతపురం (తాడిపత్రి) తదితర జిల్లాల్లో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో కనీసం 15 నుంచి 20 మంది వైయస్సార్‌సీపీ మాజీ సర్పంచ్‌లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలను బైండోవర్ల పేరుతో వేధిస్తున్నారు. ఎన్నికలు ముగిసే వరకు ఎలాంటి నిరసనల్లో పాల్గొనకూడదని, నిబంధనలు ఉల్లంఘిస్తే నేరుగా జైలుకు పంపుతామని హెచ్చరిస్తున్నారు.

రౌడీ షీట్లు చట్ట విరుద్ధం:

గుంటూరు జిల్లాలో స్థానిక సంస్థలు ఎన్నికల్లో వైయస్సార్ సీపీ తరపున పోటీ చేసే అభ్యర్థులతో పాటు పార్టీ కీలక నేతలపై పోలీసులు రౌడీ షీట్లు ఓపెన్ ప్రక్రియ చట్ట విరుద్ధమంటూ గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్ కు వైయస్సార్ సీపీ నేతలు వినతి పత్రం అందించారు. అంబటి రాంబాబు, నూరి ఫాతిమా, డైమండ్ బాబు, బలసాని కిరణ్ కుమార్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నామినేషన్ల ముందే పోలీసుల పిలుపులు

గుంటూరు జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న వైఎస్సార్‌సీపీ ఆశావహులకు పోలీసుల నుంచి ఫోన్ కాల్స్ వస్తున్నాయి. కుల ధ్రువీకరణ పత్రాలు, నిరభ్యంతర పత్రాల కోసం మున్సిపల్, రెవెన్యూ కార్యాలయాలకు వెళ్లిన వారి వివరాలు పోలీసులకు చేరుతున్నాయి. ఆశావహులను స్టేషన్లకు పిలిపించి ఎన్నికల్లో గొడవలు జరిగితే వారినే బాధ్యులను చేస్తామని హెచ్చరిస్తున్నారు. నామినేషన్ కూడా వేయకముందే ఇటువంటి చర్యలు తీసుకోవడం వెనుక కుట్ర దాగి ఉంది. ఎన్నికల్లో పోటీ చేయడం రాజ్యాంగబద్ధమైన ఎన్నికల వ్యవస్థలో భాగం. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చట్టబద్ధమైన ముందస్తు చర్యలు తీసుకోవచ్చు. అయితే ఆ చర్యలు నిర్దిష్ట ఆధారాలపై, సరైన ప్రక్రియ ద్వారా జరగాలి. రాజకీయ అనుబంధం ఒక్కటే బైండోవర్‌కు కారణం కాకూడదు.

తిరువూరులో నేతలపై బైండోవర్లు:

కృష్ణా జిల్లా తిరువూరు నియోజకవర్గంలోనూ వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్తలు, స్థానిక నాయకులపై బైండోవర్ చర్యలు తీసుకున్నారు. సోషల్ మీడియా జిల్లా కార్యదర్శి వాళ్ల సురేష్‌ను పోలీసులు బైండోవర్ చేశారు. తిరువూరు నియోజకవర్గ మైనారిటీ కన్వీనర్ జాకీర్‌తోపాటు పలువురు నేతలపై జులుం ప్రదర్శిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో చురుగ్గా పనిచేసే నాయకులను ముందుగానే పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పడం ద్వారా వారి రాజకీయ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నారు.

చిత్తూరు గ్రామాల్లోనూ అదే పరిస్థితి:

చిత్తూరు జిల్లా రూరల్ మండల పరిధిలోని తుమ్మింద, గువ్వకల్లు, మురకంబట్టు, నాయనిచెరువు, చెర్లోపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీకి చెందిన వారిపై బైండోవర్ చర్యలు చేపట్టారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహాలు జరుగుతున్న సమయంలో గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇటువంటి చర్యలు ఎందుకు చేపడుతున్నారనే ప్రశ్నను ప్రతిపక్షం లేవనెత్తుతోంది. గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని కొన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో 15 నుంచి 20 మందిని బైండోవర్ చేశారు. మాచర్ల, గురజాల, నరసరావుపేట ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి. అనంతపురం జిల్లా తాడిపత్రిలో నెల రోజుల ముందునుంచే బైండోవర్ ప్రక్రియ ప్రారంభమైంది.





ఎన్నికలంటే భయం..
బైండోవర్లే ఆయుధం!









ధ్రువపత్రాల జారీపైనా వివక్ష

బైండోవర్ల వివాదానికి తోడు అభ్యర్థులకు అవసరమైన ధ్రువపత్రాల జారీలో జాప్యం జరుగుతోందన్న అంశం కూడా రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టికి వెళ్లింది. అక్టోబర్ 5న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. కుల, కమ్యూనిటీ ధ్రువపత్రాలు, నో డ్యూస్ సర్టిఫికెట్లు, ఎన్ఓసీల జారీకి సర్వర్ సమస్యలను కారణంగా చూపుతున్నారని ఫిర్యాదు చేశారు. అర్హులైన అభ్యర్థులకు అవసరమైన పత్రాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అక్టోబర్ 9న మరో మూడు లేఖల ద్వారా అభ్యర్థులు, ప్రతిపాదకులు, ఎన్నికల ఏజెంట్లకు రక్షణ కల్పించాలని, జిల్లా కేంద్రాల్లో అదనపు నామినేషన్ సదుపాయం ఏర్పాటు చేయాలని, కేంద్ర సాయుధ పోలీసు బలగాలను మోహరించాలని కోరారు. నామినేషన్ కేంద్రాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల సంఘం బాధ్యత కీలకం

స్థానిక ఎన్నికల నిర్వహణలో పారదర్శకతకు సంబంధించి కొన్ని కీలక అంశాలపై స్పష్టత కావాలి. జిల్లాలవారీగా ఎంతమందిని బైండోవర్ చేశారు? వారిలో రాజకీయ పార్టీలకు చెందినవారు ఎంతమంది? ఎన్ని చర్యలు పాత కేసుల ఆధారంగా చేపట్టారు? నామినేషన్లకు సిద్ధమవుతున్న వారిపై నమోదైన కేసుల వివరాలేమిటి? అలాగే ఎన్నికల విధుల నుంచి అధికారులను తప్పించడానికి వచ్చిన ఫిర్యాదులు, వాటిపై తీసుకున్న నిర్ణయాలు, ఎన్నికల దశల మార్పులకు సంబంధించిన ప్రతిపాదనలు ఉంటే వాటి కారణాలను కూడా వెల్లడించాలి.

నిర్భయంగా నామినేషన్లు వేసుకోనివ్వాలి

స్థానిక ఎన్నికల్లో శాంతిభద్రతలను కాపాడటం పోలీసుల బాధ్యత. అదే సమయంలో అర్హులైన ప్రతి అభ్యర్థి నిర్భయంగా నామినేషన్ దాఖలు చేయగలిగే వాతావరణం కల్పించడం ఎన్నికల యంత్రాంగం కర్తవ్యం. వైఎస్సార్‌సీపీ చేస్తున్న బైండోవర్ వేధింపుల ఆరోపణలపై రాష్ట్ర ఎన్నికల సంఘం స్వతంత్రంగా పరిశీలించి, చర్యలు చట్టబద్ధమైనవో కాదో స్పష్టం చేయాలి. ఎన్నికల బరిలో ఎవరు ఉండాలో నిర్ణయించాల్సింది చట్టం, ప్రజాస్వామ్య ప్రక్రియ మాత్రమే. పోలీసు చర్యలు రాజకీయ పోటీని నిరోధించే సాధనాలుగా మారకుండా చూడటం అత్యంత అవసరం.

బైండోవర్ చట్టం ఏం చెబుతోంది?

భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (BNSS)లో శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉన్న సందర్భాల్లో నిరోధక చర్యలకు నిబంధనలు ఉన్నాయి. సెక్షన్ 126 ప్రకారం శాంతిభద్రతలకు ముప్పు ఏర్పడే అవకాశంపై తగిన సమాచారం ఉన్నప్పుడు కార్యనిర్వాహక మేజిస్ట్రేట్ సంబంధిత వ్యక్తిని వివరణ కోరవచ్చు. అయితే బైండోవర్ అంటే తప్పనిసరిగా అరెస్టు చేయడం లేదా ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హుడిగా ప్రకటించడం కాదు. బాండ్ షరతులు, విచారణ ప్రక్రియ, వ్యక్తిగత పరిస్థితులను బట్టి చట్టపరమైన పరిణామాలు ఉంటాయి.

నిబంధనలకు విరుద్ధంగా పోలీసుల తీరు

సీఆర్‌పీసీ/బీఎన్ఎస్ఎస్ ప్రకారం అల్లర్లు జరగకుండా కేవలం పాత నేరస్తులు, రౌడీషీటర్లు, పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారిని మాత్రమే తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయాలి. కానీ ప్రస్తుతం జరుగుతున్న తీరు మరోలా ఉంది. ఎలాంటి నేర చరిత్ర లేని ప్రతిపక్ష పార్టీ నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, సామాన్య కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. నామినేషన్లు కూడా వేయకుండా ముందే భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నిర్ణేతలుగా ఉండాలి కానీ, పోలీసులను అడ్డుపెట్టుకుని చేసే ఇటువంటి అణచివేత చర్యలు ఎక్కువ రోజులు సాగవని, ప్రజలు తగిన సమయంలో తగిన బుద్ధి చెబుతారని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. చట్టాన్ని, వ్యవస్థలను కాపాడాల్సిన పోలీసులే ఒక రాజకీయ పార్టీకి కీలుబొమ్మలుగా మారి ప్రతిపక్షాన్ని అణచివేయడం ప్రజాస్వామ్యానికే పెనుముప్పు. నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం, బైండోవర్లతో భయభ్రాంతులకు గురిచేయడం ద్వారా ఎన్నికల్లో గెలవాలని చూస్తున్న చంద్రబాబు సర్కారు కుట్రలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. పోలీసుల జులుం ఎంతగా పెరిగినా, ప్రజా సంకల్పంతో ముందుకు సాగుతున్న వైయస్సార్‌సీపీ శ్రేణుల గొంతును ఎవరూ నొక్కలేరు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే స్వయంగా ఈ అరాచక పాలనకు తగిన బుద్ధి చెప్పడం తథ్యం.

వైయస్ఆర్‌సీపీ నేతలపై రౌడీషీట్ల ప్రక్రియను నిలిపివేయాలి

- చట్టవిరుద్ధంగా రౌడీషీట్లు తెరవడంపై గుంటూరు ఎస్పీకి వైయస్ఆర్‌సీపీ నేతల వినతి



గుంటూరు: స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీ తరఫున పోటీ చేసే అభ్యర్థులతో పాటు పార్టీ కీలక నేతలపై పోలీసులు రౌడీషీట్లు తెరిచే ప్రక్రియ చేపట్టడాన్ని వ్యతిరేకిస్తూ వైయస్ఆర్‌సీపీ నాయకులు గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్‌కు నేతలు వినతిపత్రం అందించారు. ఈ ప్రక్రియ చట్టవిరుద్ధమని పేర్కొంటూ, నిబంధనలకు విరుద్ధంగా చర్యలు తీసుకోకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు, వైయస్ఆర్‌సీపీ గుంటూరు నగర అధ్యక్షురాలు నూరి ఫాతిమా, డైమండ్ బాబు, బలసాని కిరణ్‌కుమార్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెల్లూరు తొలి మేయర్ అభ్యర్థిగా ప్రకటించడం జీవితంలో మరిచిపోలేను

- ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి
- పార్టీ విధేయులకు వైయస్ జగన్ అవకాశం కల్పిస్తారనడానికి ఇదే నిదర్శనం



నెల్లూరు: వైయస్ఆర్‌సీపీ తరఫున నెల్లూరు మేయర్ అభ్యర్థిగా తనను ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రిజర్వేషన్లు ఖరారు కాకముందే తన పేరును ప్రకటించడాన్ని జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేనని పేర్కొన్నారు. పార్టీకి విధేయంగా పనిచేసే నాయకులకు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తగిన గుర్తింపు, అవకాశం కల్పిస్తారనడానికి ఇది నిదర్శనమని చెప్పారు.
రానున్న ఎన్నికల్లో వైయస్ జగన్ కోసం పనిచేసే నాయకులు, కార్యకర్తలతో కలిసి విజయం దిశగా అడుగులు వేస్తామని ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వైయస్ఆర్‌సీపీకి అభ్యర్థులే లేరని విమర్శిస్తున్న కూటమి నేతలు ఇప్పటివరకు తమ అభ్యర్థిని ప్రకటించలేకపోతున్నారని వ్యాఖ్యానించారు. నెల్లూరు నగరంలోని 72 డివిజన్ల ప్రజలు వైయస్ఆర్‌సీపీకి అండగా నిలుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. 2024లో పొరపాటు చేశామని, మరోసారి మోసపోవడానికి సిద్ధంగా లేమని ప్రజలు చెబుతున్నారని పేర్కొన్నారు. అక్రమ అరెస్టులు, బైండోవర్ చర్యలు, బెదిరింపులకు వైయస్ఆర్‌సీపీ శ్రేణులు భయపడబోవని ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. గత వైయస్ జగన్ పాలనను, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పనితీరును బేరీజు వేసుకునే ప్రజలు వైయస్ఆర్‌సీపీకి మద్దతుగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

గ్యాస్ సిలిండర్ పేలుడు బాధితురాలికి ఎమ్మెల్యే విరుపాక్షి పరామర్శ



కర్నూలు: గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటనలో గాయపడి కర్నూలులోని అమీలియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిప్పగిరి గ్రామానికి చెందిన పిల్లెలి కదిరమ్మను ఆలూరు ఎమ్మెల్యే బుసినె విరుపాక్షి, ఆయన సోదరుడు బుసినె శ్రీరాములు పరామర్శించారు. కదిరమ్మ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.
ప్రమాదంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆపద సమయంలో బాధితురాలిని పరామర్శించి, వైద్య సేవలపై వివరాలు తెలుసుకోవడం ద్వారా కుటుంబానికి ధైర్యం కల్పించారు.

పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి



- పెడన నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి ఉప్పాల రాము

కృష్ణా జిల్లా: వైయస్ఆర్‌సీపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పెడన నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి ఉప్పాల రాము పిలుపునిచ్చారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండల కేంద్రంలోని కూనసాని కృష్ణకాంప్లెక్స్‌లో వైయస్ఆర్‌సీపీ మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి ఉప్పాల రాము పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప్పాల రాము మాట్లాడుతూ, పార్టీ సంస్థాగత బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉప్పాల రాము కోరారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సీపీ జోన్3 ప్రచార విభాగం అధ్యక్షురాలు మైలా రత్నకుమారి, కృత్తివెన్ను మండల వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

- బాధిత కుటుంబానికి వడ్డీ రఘురామ్ నాయుడు ఆర్థిక సాయం



తాడేపల్లిగూడెం: పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం రూరల్ మండలం వెంకటరమణగూడెం గ్రామానికి చెందిన బొట్టా ముకేంద్ర రోడ్డుప్రమాదంలో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటన గురించి తెలుసుకున్న తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి వడ్డీ రఘురామ్ నాయుడు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ముకేంద్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ తీరని దుఃఖాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



రైతుల ఆవేదనను పట్టించుకోని కూటమి ప్రభుత్వం

- డాక్టర్ అశోక్‌కుమార్ చింతలపూడి ఆగ్రహం

అద్దంకి: రైతులు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని, కానీ కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ కన్నీరు పెడుతున్నారని అద్దంకి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ అశోక్‌కుమార్ చింతలపూడి విమర్శించారు. సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు గ్రామంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పంటలు ఎండిపోతుండటంతో రైతులు విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధర్నాకు దిగిన ఘటనపై ఆయన స్పందించారు. పంటలు ఎండిపోతున్నాయని, తమ పంటలను కాపాడాలని రైతులు వేడుకుంటున్నా ప్రభుత్వం, విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.గంట, అరగంట మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తున్న పరిస్థితుల్లోనూ తీవ్రమైన వోల్టేజీ సమస్యలు ఎదురవుతున్నాయని, అధికారుల నిర్లక్ష్యంతో రైతులు నష్టపోతున్నారని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి రైతులకు సకాలంలో నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోకుండా తగిన చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని వైయస్ఆర్‌సీపీ తరఫున కోరారు.

పసుపల్లిలో 'గడప గడపకు వైయస్ఆర్‌సీపీ'

- స్థానిక ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని గన్నవరపు శ్రీనివాసరావు పిలుపు



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా: పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం పసుపల్లి గ్రామంలో వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో గడపగడపకూ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గన్నవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ, గత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని వివరించారు. ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని, 2029లో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్, మాజీ ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావుతో పాటు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గెలుపు కోసం అడుగడుగునా అడ్డదారులు

■ మాజీ మంత్రి కురసాల కన్నబాబు



తాడేపల్లి : స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పోలీసులను, అధికార యంత్రాంగాన్ని ఉపయోగించుకుంటూ ప్రతిపక్ష వైయస్సార్‌సీపీ అభ్యర్థులను ఇబ్బందులకు గురిచేస్తోందని మాజీ మంత్రి కురసాల కన్నబాబు ఆరోపించారు. వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, నామినేషన్లకు అవసరమైన కుల ధ్రువీకరణ, నో డ్యూస్ సర్టిఫికెట్ల జారీలో జాప్యం చేయడం, బైండోవర్ కేసులతో బెదిరించడం వంటి చర్యలను ఖండించారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా ఎన్నికల సంఘం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

అభ్యర్థులను పోటీకి దూరం చేసే ప్రయత్నాలు

దసరా నవరాత్రుల సమయంలో హడావుడిగా ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడం వెనుక రాజకీయ వ్యూహం ఉందని కన్నబాబు విమర్శించారు. అభ్యర్థులకు అవసరమైన ధ్రువపత్రాలు సకాలంలో ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం, తప్పులతో కూడిన సర్టిఫికెట్లు జారీ చేయడం, బలమైన అభ్యర్థులను కౌన్సెలింగ్ పేరుతో పిలిచి బెదిరించడం వంటి చర్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. వార్డుల విభజన, రిజర్వేషన్ల ప్రక్రియలోనూ పారదర్శకత ఉండాలని స్పష్టం చేశారు.

పోలీసులు చట్టప్రకారమే పనిచేయాలి

పోలీసులు రాజకీయ పార్టీలకు అనుకూలంగా కాకుండా చట్టప్రకారం విధులు నిర్వర్తించాలని కన్నబాబు సూచించారు. పాత కేసులు, బైండోవర్ చర్యలు, అర్ధరాత్రి వరకు పోలీస్ స్టేషన్లలో ఉంచి బెదిరించడం ద్వారా వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను భయపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అభ్యర్థులు, నాయకుల కదలికలపై నిఘా పెట్టడం సరికాదని పేర్కొన్నారు. చట్టవిరుద్ధంగా వ్యవహరించే అధికారులపై న్యాయస్థానాల్లో పోరాడతామని స్పష్టం చేశారు.

ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగాలి

వార్డుల విభజన, రిజర్వేషన్లు, ఓటర్ల జాబితాలు, నామినేషన్లు, పోలీసుల చర్యలు సహా ఎన్నికల ప్రక్రియలోని ప్రతి అంశాన్ని ఎన్నికల సంఘం పర్యవేక్షించాలని కన్నబాబు కోరారు. ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, తీసుకున్న చర్యలను వెల్లడించాలని సూచించారు. ప్రజలు ఎవరిని ఎన్నుకోవాలో ప్రజలే నిర్ణయించాలని, అధికారులు లేదా పోలీసులు ఆ నిర్ణయాన్ని ప్రభావితం చేయకూడదని స్పష్టం చేశారు.

జగన్ వ్యక్తిగత హాజరుపై ఎలాంటి ఆదేశాలు లేవు

■ ఎల్లో మీడియా ప్రచారమంతా అవాస్తవం.. తప్పుడు కథనాలపై చట్టపరమైన చర్యలు

■ వైయస్ఆర్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి స్పష్టీకరణ



తాడేపల్లి : వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలంటూ ఎలాంటి ఆదేశాలు లేవని పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు మలసాని మనోహర్‌రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఎల్లో మీడియా తప్పుడు కథనాలు ప్రచారం చేస్తోందని విమర్శించారు. వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, కోర్టు విచారణల వివరాలను వక్రీకరించి ప్రచారం సరికాదన్నారు.

కోర్టు ప్రక్రియను వక్రీకరించొద్దు

జగన్ వ్యక్తిగత హాజరుపై ఆదేశాలు ఇచ్చినట్లు ప్రచారం చేయడం అవాస్తవమని మనోహర్‌రెడ్డి అన్నారు. జగన్‌కు సంబంధించిన కేసుల్లో ఇప్పటికే రోజువారీ విచారణలు జరుగుతున్నాయని, ఈడీ చేసిన అభ్యర్థనపై ఆయన తరఫు న్యాయవాదులు కోర్టుకు వివరించారని తెలిపారు. సీబీఐ, ఈడీ ఛార్జిషీట్లపై విచారణ కొనసాగించే అంశాన్ని కోర్టు పరిశీలించిందని పేర్కొన్నారు. వాస్తవాలను పక్కనపెట్టి జగన్‌కు కోర్టులో షాక్ అంటూ ప్రచారం చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వ్యవహారశైలిపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయని మనోహర్‌రెడ్డి అన్నారు. కోర్టు ఆదేశాలను వక్రీకరించి వార్తలు ప్రసారం చేయడం మానుకోవాలని మనోహర్‌రెడ్డి మీడియా సంస్థలకు సూచించారు. వాస్తవాలను నిర్ధారించకుండా తప్పుడు కథనాలు ప్రచురించే సంస్థలపై పరువు నష్టం దావాతో పాటు ఇతర చట్టపరమైన చర్యలు తీసుకునే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. న్యాయస్థానాల ప్రక్రియను రాజకీయ ప్రచారానికి ఉపయోగించకూడదని స్పష్టం చేశారు.

స్థానిక ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులను ఓడించేందుకు చంద్రబాబు కుట్రలు

■ వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ ధ్వజం



తాడేపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక కూటమి ప్రభుత్వం అడ్డదారులు తొక్కుతోందని పార్టీ అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ విమర్శించారు. వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, బలమైన అభ్యర్థులను పోటీకి దూరం చేసేందుకు అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం, గతంలో జారీ చేసిన ధ్రువపత్రాలపై వివాదాలు, పోలీసుల ద్వారా బెదిరింపులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. విశాఖపట్నానికి చెందిన వెంకట నాగశశికళ, వెంకట సత్యల కుల ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి వివాదాలు తలెత్తడంపై పుత్తా శివశంకర్ ప్రశ్నలు లేవనెత్తారు. గతంలో జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలు, అఫిడవిట్లు, అధికారిక రికార్డులను పరిశీలించి చట్టప్రకారం నిర్ణయం తీసుకోవాలని సూచించారు. మార్కాపురంలో వైయస్ఆర్‌సీపీ అభ్యర్థి ఈ నెల 6న సమర్పించిన కుల ధ్రువీకరణ పత్రం దరఖాస్తుపై ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. దరఖాస్తుల పెండింగ్‌కు కారణాలను అధికారులు వెల్లడించాలని కోరారు.

అధికారులు నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలి

ప్రభుత్వ ఉద్యోగులు ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా కాకుండా చట్టప్రకారం పనిచేయాలని పుత్తా శివశంకర్ అన్నారు. కుల, నివాస ధ్రువీకరణ పత్రాలను నిర్ణీత విధానాల ప్రకారం జారీ చేయాలని, అనవసర అభ్యంతరాలతో అభ్యర్థులను కార్యాలయాల చుట్టూ తిప్పకూడదని పేర్కొన్నారు. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించకపోతే ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులకు ఆధారాలతో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడకముందే వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై బైండోవర్ చర్యలు చేపట్టడంపై పుత్తా శివశంకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడాన్ని ఎవరూ వ్యతిరేకించరని, రాజకీయ కారణాలతో ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడం సరికాదని అన్నారు. పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా పనిచేసి, ఎన్నికల్లో ప్రతి ఒక్కరికీ సమాన రక్షణ కల్పించాలని కోరారు.

నాడు మెగా డీఎస్సీతో దగా.. నేడు షార్ట్ డీఎస్సీతో మరో చీటింగ్!

■ వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్ ధ్వజం



తాడేపల్లి: మెగా డీఎస్సీ-2025లో 16 వేలకు పైగా పోస్టుల భర్తీపై అపకతపకల ఆరోపణలకు సమాధానం చెప్పకుండా, స్వతంత్ర విచారణకు ఆదేశించకుండా 2,721 పోస్టులతో షార్ట్ డీఎస్సీ ప్రకటించడం నిరుద్యోగ యువతను మరోసారి మోసం చేయడమేనని వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్ ధ్వజమెత్తారు. ప్రకాశం జిల్లాలో ఉపాధ్యాయ పోస్టు పేరుతో రూ.14.10 లక్షలు తీసుకున్నారన్న కేసు, 870 క్రీడా ధ్రువపత్రాల ప్రామాణికత, జూడో నియామకాలు, టెట్ అర్హతలు, ఈడబ్ల్యూఎస్ ధ్రువపత్రాలు, త్రీమెన్ కమిటీ నివేదికపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో 47, 23, 56లో ఏ నిబంధనలు కొత్త డీఎస్సీకి వర్తిస్తాయో వెల్లడించాలని కోరారు.

తాడేపల్లిలోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఉద్యోగాల భర్తీకి తమ పార్టీ వ్యతిరేకం కాదని, నిరుద్యోగులకు న్యాయం జరగాలన్నదే తమ అభిమతమని స్పష్టం చేశారు. షార్ట్ డీఎస్సీకి షెడ్యూల్ ప్రకటించి, నియామకాలను పారదర్శకంగా పూర్తి చేయాలని కోరారు. మెగా డీఎస్సీపై స్వతంత్ర విచారణ జరిపించాలని, ఈ వ్యవహారంపై బాధ్యత వహిస్తూ లోకేష్ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నియామకాల్లో అక్రమాలకు తావిస్తే నిరుద్యోగ యువతతో కలిసి వైయస్ఆర్‌సీపీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈడీ కేసులో వైయస్ జగన్ వ్యక్తిగత హాజరుపై కొన్ని మీడియా సంస్థల్లో వచ్చిన వార్తలు అవాస్తవమని యనమల నాగార్జున యాదవ్ పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఆయన తరఫున న్యాయవాది హాజరవుతున్నారని, కేసులపై త్వరితగతిన విచారణ పూర్తయి వాస్తవాలు బయటకు రావాలని వైయస్ జగన్ కోరుకుంటున్నారని తెలిపారు.

Social Buzz









YSRCP Fact Check

జగన్ వ్యక్తిగత హాజరుపై ఆదేశాల్లేవు అయినా

ఎల్లోమీడియా పైత్యం

ప్రచారం

- వైయస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై నమోదు చేసిన అక్రమ కేసుల విచారణకు సంబంధించి పచ్చ మీడియా దు దుష్ప్రచారం. నాంపల్లి సీబీఐ కోర్టులో వైయస్ జగన్‌కు 'షాక్' తగిలిందంటూ, ఆయన వ్యక్తిగత హాజరుకు కోర్టు ఆదేశాలు ఇచ్చిందంటూ అవాస్తవాల ప్రసారం.









వాస్తవం



- సీబీఐ కోర్టులో జగన్‌కు షాక్ అంటూ తప్పుడు వార్తలు
- జగన్‌పై అక్రమ కేసుల్లో ఇప్పటికే రోజువారీ విచారణలు
- అయినా రోజువారీ విచారణలు చేయాలంటూ తెలంగాణ హైకోర్టులో ఈడీ పిటిషన్
- నిన్న కోర్టుముందుకు రాని పిటిషన్
- ఇదే విషయాన్ని నిన్న సీబీఐ కోర్టుకు తెలిపిన జగన్ తరపు న్యాయవాదులు
- రోజువారీ విచారణ జరుగుతున్నా హైకోర్టుకు ఈడీ వెళ్లిందన్న జగన్ తరపు న్యాయవాదులు
- ఈకేసులను త్వరగా తేల్చాలని తామే కోరుకుంటున్నామన్న విషయాన్ని పునరుద్ఘాటించిన జగన్‌తరపు న్యాయవాదులు
- ఇప్పటికే పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతుందని గుర్తుచేసిన జగన్‌తరపు న్యాయవాదులు
- వెంటనే ఈడీ తరపు న్యాయవాదులను పిలిచిన సీబీఐ కోర్టు
- మీరుకూడా సిద్ధంగా ఉన్నారా అంటూ ప్రశ్న
- ఈమేరకు సీబీఐ సహా ఈడీ ఛార్జిషీట్లపైనా వింటామన్న కోర్టు
- దీన్ని వక్రీకరిస్తూ ఎల్లోమీడియా పైత్యంతో వార్తలు
- జగన్ వ్యక్తిగత హాజరుకు ఆదేశాలంటూ తప్పుడు వార్తలు
- ఈడీ కేంద్రంగా రాజకీయ కుట్రలకు కొన్నిరోజులుగా చంద్రబాబు ప్రయత్నాలు
- ఆమేరకు బాబు చేతిలో కీలు బొమ్మలా ఈడీ

14-10-2026